www.ninadam.in

నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM డిజిటల్ ఎడిషన్

శనివారం మే 9 2026

ninadam.in

నేడు తెలంగాణలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన!

హైదరాబాద్ మే 9 (నినాదం) :
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నేడు తెలంగాణలో పర్య టించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా.తెలంగాణ రాష్ట్రంలో రూ"9.400 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాలు పారిశ్రామిక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనిలో భాగంగా.రూ 2.360 కోట్లతో జహీరాబాద్ ఇంటి గ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన

2

బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం

ప్రమాణం చేయించి గవర్నర్ ఆర్ఎన్ రవి

హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు

చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు

బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం



ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ

97 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌కు పాదాభివందనం

కోల్‌కతా, మే 9 (నినాదం) :
పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు.

మిగతా 2లో..

సీచివాలయంలో పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యక్షుడిని, సభ్యులను సన్మానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్మే 9 (నినాదం) :

మూడు లెవెల్స్.. ఒకే లక్ష్యం.. సిగ్నల్ ఫ్రీ హైదరాబాద్..!

- అండర్‌పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ త్రీ లెవెల్ ట్రాఫిక్ ప్రణాళిక
- మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ అభివృద్ధి అవసరమని సీఎం సూచన
- పార్కింగ్ సమస్యల పరిష్కారానికి మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాట్లు
- క్యూర్, ప్యూర్, రేర్ విధానంలో హైదరాబాద్ అభివృద్ధి విభజన
- ఓఆర్ఆర్ పరిసరాలను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించిన ప్రభుత్వం
- ఆర్ఆర్ఆర్ లోపల తయారీ రంగం.. బయట వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం
- తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్‌ప్లాన్‌తో సమగ్ర అభివృద్ధి లక్ష్యం
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కీలక చర్చలు

ఆధునికీకరణతో కొత్త పట్టణ సవాళ్లు ఎదురుకానున్నాయని వ్యాఖ్య

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ క్యూర్ మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్‌పై స్టాండింగ్ కమిటీ జరిగింది. ఆధునీకరణ, నగరీకరణతో సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి సమావేశంలో సవివరంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌తో పాటు ఇతర సభ్యులు, తెలంగాణ సిఎస్ కె. రామకృష్ణ రావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మే 9 (నినాదం) :
పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి చెబుతూ, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. కీలకమైన ప్రాంతాలు అండర్‌పాస్‌లు, నివాస రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల వంటి మూడు విధానాలలో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలి. ట్రాఫిక్ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం" అని వివరించారు.తెలంగాణ రాష్ట్రాన్ని ప్యూర్ క్యూర్ రేర్ విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించబడింది. రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ రేర్ గా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేశాం" అని చెప్పారు. "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047

2

ఎట్టకేలకు విజయ్ కి జై కొట్టిన వీసీకే...

టీవీకే పార్టీకి కావాల్సిన '118' రెడీ!

- తమిళనాడులో విజయ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం
- టీవీకేకు మద్దతు ప్రకటించిన వీసీకే పార్టీ
- కాంగ్రెస్, వామపక్షాలు ఇప్పటికే విజయ్‌కు మద్దతు ప్రకటించాయి
- ఎన్నికల్లో 108 సీట్లతో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరణ

చెన్నై, మే 9 (నినాదం) :
తమిళనాడు రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ నంబర్ 118ను సాధించింది. తాజాగా విడుతలై చిరుతైగళ్

2

పనివాళ్లుగా చేరి.. కోట్లు దోచేస్తున్నారు..

హైదరాబాద్‌ను భయపెడుతున్న నేపాలీ ముఠాలు

- జూబ్లీహిల్స్ ప్రాంతంలో వరుస హత్యలు, దోపిడీలతో భయాందోళనలు
- పని మనుషులుగా చేరి నేరాలకు పాల్పడుతున్న నేపాలీ ముఠాలు
- ఈ దోపిడీల వెనుక నేపాల్ నుంచి పనిచేస్తున్న మాస్టర్ మైండ్
- నిందితుల కోసం 'ఆపరేషన్ నేపాల్'కు సిద్ధమైన నగర పోలీసులు

హైదరాబాద్ మే 9 (నినాదం) :
హైదరాబాద్‌లోని సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్, నందగిరి హిల్స్ ప్రాంతాలు ఇప్పుడు భయంతో వణికిపోతున్నాయి. పని మనుషుల రూపంలో ఇంట్లోకి వస్తున్న కొందరు నేపాలీలు విశ్వాసానికి వెన్నుపోటు పొడుస్తూ హత్యలు, దోపిడీలకు పాల్పడుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గడిచిన మూడు నెలల్లో జరిగిన మూడు ప్రధాన ఘటనలు ఈ ముఠాల క్రూరత్వానికి అద్దం పడుతున్నాయి.

వరుస ఘటనలతో కలకలం

ఫిబ్రవరి 6న నందగిరి హిల్స్‌లోని ఓ వ్యాపారి ఇంట్లో భూపిందర్ షా అనే నేపాలీ యువకుడు.. మిగతా పనివారికి

2

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

హైదరాబాద్ మే 9 (నినాదం) :
రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు

2

బండి సంజయ్ కుమారుడి పై పోక్సో కేసు..

- తెలంగాణ రాజకీయాల్లో కలకలం

హైదరాబాద్ మే 9 (నినాదం) :
హైదరాబాద్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా

2

కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు

కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం

బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట, మే 9 (నినాదం) :
కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు,

2

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల మే 9 (నినాదం) :
జమ్ము కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వారు అభిషేక సేవలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించగా, టీటీడీ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రముఖుల రాకతో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.

మా పార్టీలో ఏక్‌నాథ్ శిందేలు లేరు

- జమ్మూకశ్మీర్ సీఎం కీలక వ్యాఖ్యలు

జమ్మూకశ్మీర్ మే 9 (నినాదం) :
జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్

2

నోరు అదుపులో పెట్టుకో

కేటీఆర్

- ఫాంహౌజ్ డ్రగ్స్ కేసులు మాకు తెలియదు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి

రావడం కల్ల: బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ మే 9 (నినాదం) :
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకారంవల్లే ఆయన తండ్రి కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమయ్యారని కేంద్రమంత్రి

2

www.ninadam.in

నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM

డిజిటల్ ఎడిషన్

శనివారం మే 9 2026

ninadam.in

నేడు తెలంగాణలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన!

చేయనున్నారు.ప్రధాని మోడీ సభ ఏర్పాట్లకు సంబంధించి పార్టీ రాష్ట్ర నేతల మధ్య సమన్వయం సంపూర్ణంగా ఉంది ముఖ్య నేతలంతా మమేకమై ప్రచారం చేస్తున్నారు.అన్ని ప్రాంతాలకు వెళ్లి సభకు తరలిరావాలని పిలుపునిస్తున్నారు.గోడలపై వాల్ రైటింగ్,బైక్ ర్యాలీలు ఇలా ఊరు వాడ పండగ వాతావరణం లో జనాన్ని ఆహ్వానిస్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా సభా ప్రాంగణం మొత్తం జర్మన్ టెంట్లు వేసి ప్రజలకు మంచినీరు,మజ్జిగ ప్యాకెట్లు,విరివిగా ఏర్పాటు చేస్తున్నారు.నరేంద్ర మోడీ రాకతో మహా నగరం కాస్తా మొత్తం కాషాయమ యం కానుంది.జన సమీకరణ కోసం బిజెపి శ్రేణులు ప్రత్యేక రైళ్లు,ప్రైవేటు బస్సులు ఏర్పాటు చేశారు

బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరిం చారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు. కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.

కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతుందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మిడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

నోరు అదుపులో పెట్టుకో కేటీఆర్

బండి సంజయ్ విమర్శించారు. కేటీఆర్‌ను చూసి బీఆర్ ఎస్ కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ప్రధాని రాక సందర్భంగా బండి నేతృత్వంలో ఆర్టీసీ ఎక్స్‌రోడ్ నుంచి అమీర్‌పేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేటీఆర్ మాదిరిగా దోచుకోవడం నాకు తెలియదు. రైతులకు బేడీలు వేసి అరిగోస పెట్టడం నాకు తెలియదు..డ్రగ్స్ తీసుకోవడం నాకు తెలియదు..కాళేశ్వరం, ఈ-ఫార్ములా, విద్యుత్ కొనుగోళ్ల అవినీతి మాకు తెలియదు..ఫాంహౌజ్ డ్రగ్స్ కేసులు మాకు తెలియదు, మంది కొంపలు ముంచడం అసలే తెలియదు, ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకునేలా చేయడం మాకు తెలియదు, మాకు ఏం తెలుసో ప్రజలు నిర్ణయిస్తారు. మీకు ఏం తెలుసో ప్రజలు గ్రహించి మిమ్మల్ని ఓడించారు అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అహంకారం చూపించి, ఇప్పుడు అధికారం పోయాక కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కాళ్లు మొక్కుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఏం చేసినా రాష్ట్రంలో ఇక అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి తాము నిధులు తెస్తుంటే కాంగ్రెస్ నేతలు తెలంగాణ సొమ్మును ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నోటి దురుసుతనమే తమ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి కారణమని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ అన్నారు.

బీఆర్ఎస్ ఖాళీయే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్

హైదరాబాద్, మే 9 (నినాదం) :
తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా 8 స్థానాలను కైవసం చేసుకుని, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకున్న కమలదళం, ఇప్పుడు మిషన్ 2028 లక్ష్యంగా పావులు కదుపుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే కాకుండా, బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసేలా బీజేపీ అగ్రనాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. పదేళ్లపాటు చక్రం తిప్పిన బీఆర్ఎస్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఓటమి తర్వాత ఆ పార్టీ నుంచి వలసలు కొనసాగుతుండగా, వాటిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో బీజేపీ విఫలమవుతోంది. కానీ ఇప్పుడు రూటు మార్చాలనుకుంటోంది. నియోజకవర్గస్థాయి నేతలు లేకపోవడం ఆ పార్టీకి సమస్యగా మారింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, బలమైన కేడర్‌ను ఆకర్షించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని డిసైడయింది. బీఆర్ఎస్ రాజకీయ ఉనికి ముగిసింది అనే సంకేతాలను ప్రజల్లోకి బలంగా పంపడం ద్వారా, ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది.బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలుగా ఉన్న ఈటల రాజేందర్ , కేంద్ర మంత్రి బండి సంజయ్ భిన్నమైన వ్యూహాలతో పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ అంతర్గత పరిణామాలు తెలిసిన ఈటల, ఆ పార్టీలోని అసంతృప్త నేతలతో టచ్‌లో ఉంటూ ఆపరేషన్ ఆకర్ష్ ను పర్యవేక్షిస్తుండగా.. బండి సంజయ్ తనదైన శైలిలో హిందుత్వ ఎజెండా, యువతను ఆకట్టుకునేలా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. సంస్థాగతంగా బలంగా ఉన్న ప్రాంతాల్లో పట్టు నిలుపుకుంటూనే, బలహీనంగా ఉన్న దక్షిణ తెలంగాణలో పార్టీని విస్తరించడమే వీరిద్దరి ప్రధాన లక్ష్యం.రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు క్రమంగా ద్విపాక్షికంగా మారుతున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా ఉన్న పోరు, ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా రూపాంతరం చెందుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బలం, రాష్ట్రంలో పెరుగుతున్న ప్రజాదరణను చూపిస్తూ.. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను ఢీకొట్టే ఏకైక శక్తి బీజేపీయేనని నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఉనికిని క్రమంగా దెబ్బతీస్తూ, ఆ పార్టీకి ఉన్న ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించేందుకు కమలనాథులు సిద్ధమయ్యారు.బీఆర్ఎస్ నుంచి వలసలు పెరగడం వల్ల ఆ పార్టీ కేడర్ చెల్లాచెదురవుతోంది. గతంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించిన ఓటర్లు ఇప్పుడు బీఆర్ఎస్‌ను బలహీనంగా భావించి, కమలం వైపు చేరుతారని నమ్ముతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్‌కు రావడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతీరెడ్డి క్లారిటీ ఇచ్చినా..వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్‌లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతీరెడ్డి బీజేపీలో చేరబోతున్నారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నర్మగర్భంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.ఇక గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న ఒకర్రిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట.మోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు..ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్టుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్ అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు. మరి మోదీ సభ వేదికగా బీజేపీలో చేరేదెవరో చూడాలి 2028 నాటికి తెలంగాణలో అధికారం చేపట్టడం అసాధ్యం కాదని పార్టీ గట్టి నమ్మకంతో ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతున్న మాట వాస్తవం. పార్లమెంట్ ఫలితాల జోష్‌ను అలాగే కొనసాగించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తేనే మిషన్ 2028 విజయవంతం అవుతుంది. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా దెబ్బతీసి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో బీజేపీ ఎంతవరకు సఫలమవుతుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

అమరావతి, మే 9 (నినాదం) :
ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

- రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు
- వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష

విశాఖపట్నం, మే 9 (నినాదం) :
రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం



పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

బండి సంజయ్ కుమారుడి పై పోక్సో కేసు..

మారింది. మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఫిర్యాదు ప్రకారం,17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. మొయినాబాద్ ప్రాంతంలోని ఫార్మ్ హౌస్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగినట్లు బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించినట్లు సమాచారం.ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 తీ/లి 12 కింద బండి సాయి భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.ప్రస్తుతం పోలీసులు బాధితురాలి వాంగ్మూలం,కాల్ డేటా,డిజిటల్ ఆధారాలు,మెడికల్ సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం.ఇక బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు.తమ కుమార్తెపై మానసిక ఒత్తిడి పెరగడంతో రెండు సార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే కేసు నుంచి తప్పించుకునేందుకు తమ కూతురిపైనే తప్పుడు కేసులు పెట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.అయితే ఈ వ్యవహారంపై బండి సంజయ్ వర్గం పూర్తిగా భిన్నమైన వాదన వినిపిస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత"హనీ ట్రాప్"వ్యవహారమని,తమ వద్ద నుంచి రూ.5 కోట్ల డిమాండ్ చేశారని చెబుతున్నారు.రాజీ ప్రయత్నాల్లో భాగంగా రూ.50 వేల రూపాయలు ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది.అయితే"ఎలాంటి తప్పు చేయనప్పుడు డబ్బులు ఎందుకు ఇచ్చారు?అన్న ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారి తీస్తోంది.ఈ అంశంలో నిజానిజాలు పోలీసు దర్యాప్తులోనే తేలాల్సి ఉంది.ప్రస్తుతం ఈ కేసు రాజకీయంగా కూడా వేడెక్కుతోంది.అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండగా,సోషల్ మీడియాలో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది.కేసు దర్యాప్తు ఏ మలుపు తిరుగుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

మా పార్టీలో ఏక్‌నాథ్ శిందేలు లేరు

అబ్దుల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఫిరాయింపులకు అవకాశమే లేదంటూ ప్రతిపక్ష భాజపాకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే పేరును ప్రస్తావించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సునీల్ శర్మ మాట్లాడుతూ.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆ పార్టీలో చాలామంది ఏక్‌నాథ్ శిందేలు ఉన్నారని వ్యాఖ్యలు చేశారు. వారు పార్టీ నుంచి విడిపోవడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ అసమ్మతి భయంతోనే ఒమర్ క్యాబినెట్‌ను విస్తరించలేకపోతున్నారని అన్నారు. ఈ వ్యాఖ్యలకు తాజాగా ఒమర్ బదులిచ్చారు. "మా ఎమ్మెల్యేలు అంతా కలిసికట్టుగా ఉన్నారు. అసమ్మతితో భాజపాలో చేరేవారు ఎవరూ లేరు. ప్రతిపక్ష నేత చేసిన వ్యాఖ్యలు భాజపా ఉద్దేశాన్ని వెల్లడిస్తున్నాయి. భాజపా సహాయంతోనే ఏక్‌నాథ్ శిందే అలా చేశారు. ఆయన జమ్మూకశ్మీర్‌లో ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని తహతహలాడుతున్నట్లు కనిపిస్తోంది. కానీ మా పార్టీలో శిందేలు లేరు" అని ఒమర్ పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఏక్‌నాథ్ శిందే దాదాపు 50 మంది ఎమ్మెల్యేలతో ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వంపై తిరుగుబాటు చేయడంతో శివసేన రెండుగా చీలిపోయిన సంగతి తెలిసిందే. దాంతో అప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ఆ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. అప్పటినుంచి పార్టీల్లో తిరుగుబాటు నేతలను ఉద్దేశించి మాట్లాడేటప్పుడల్లా శిందే పేరు ప్రస్తావనకు వస్తోంది.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

తగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పని వేళలను 12వ తేదీ నుంచి పొడిగిస్తున్నామన్నారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అవసరమైతే మరింత సమయాన్ని పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదే విధంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహశీల్దార్ కార్యాలయాలను కూడా సమన్వయం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, వేగం, ప్రజలకు సౌకర్యం ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం పని చేస్తోందని, దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతును ఆదేశించారు.

మూడు లెవెల్స్.. ఒకే లక్ష్యం.. సిగ్నల్ ఫ్రీ హైదరాబాద్..!

మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించాం. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్స్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నాం. మార్పాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. హైదరాబాద్ నగర సరఫరా, పట్టణాభివృద్ధి, వీబంఱ =వయబజవఞఅశీఱ తదితర ప్రభుత్వ ప్రణాళికలను కంపెనీ పవర్ పాయింట్ ద్వారా స్టాండింగ్ కమిటీకి వివరించారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రి గారిని అభినందించారు. దీనితో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి చర్యలను కమిటీ ప్రశంసించింది. అంతకుముందు సమావేశం ప్రారంభంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను ముఖ్యమంత్రి గారు సత్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు గుర్తు.

ఎట్టకేలకు విజయ్ కి జై కొట్టిన వీసీకే... టీవీకే పార్టీకి కావాల్సిన '118' రెడీ!

కచ్చి (వీసీకే) పార్టీ మద్దతు ప్రకటించడంతో విజయ్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు వీసీకే పార్టీ నుంచి టీవీకే ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున లేఖ అందుకున్నారు. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 సీట్లు అవసరం. ఏప్రిల్ 23న జరిగిన ఎన్నికల్లో టీవీకే 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, సొంతంగా మెజారిటీ రాకపోవడంతో కాంగ్రెస్ (5 సీట్లు), సీపీఐ (2 సీట్లు), సీపీఎం (2 సీట్లు) పార్టీలతో చర్చలు జరిపింది. ఈ పార్టీలు ఇప్పటికే మద్దతు ప్రకటించడంతో టీవీకే బలం 116కి పెరిగింది. తాజాగా వీసీకే తన ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతును ప్రకటించడంతో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సంఖ్యాబలం సమకూరింది. వీసీకే అధినేత తోల్. తిరుమావళవన్ నేడు టీవీకేకు బేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు అధికారికంగా లేఖ అందించారు. తొలి ఎన్నికల్లోనే అద్భుత ప్రదర్శన చేసిన టీవీకే, దశాబ్దాలుగా తమిళ రాజకీయాలను శాసిస్తున్న ద్రవిడ పార్టీలైన డీఎంకే (59), అన్నాడీఎంకే (47)లను వెనక్కి నెట్టింది. ఈ తాజా పరిణామంతో, గవర్నర్ ఆర్.వి. అర్లేకర్ త్వరలోనే విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించే అవకాశం ఉంది.

పనివాళ్లుగా చేరి.. కోట్లు దోచేస్తున్నారు..

మత్తుమందు ఇచ్చి దాదాపు రూ. 2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలతో పరారయ్యాడు. మార్చి 14న జూబ్లీహిల్స్‌లో మరో వ్యాపారి ఇంట్లో చేరిన ఇద్దరు నేపాలీలు, యజమాని లేని సమయంలో లాకర్లు పగలగొట్టి రూ. 3 కోట్ల విలువైన నగలను దోచుకెళ్లారు. తాజాగా, మే 8న విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇంట్లో పనిచేస్తున్న నేపాలీ యువతి యజమాని భార్యను హత్య చేసి నగదు, నగలతో ఉడాయించడం పెను సంచలనం సృష్టించింది. ఈ వరుస ఘటనల వెనుక ఒకే ముఠా పనితీరు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

పక్కా ప్లాన్‌తో దోపిడీ

ఈ ముఠాల పనితీరు చాలా పక్కాగా ఉంటోంది. ముందుగా ధనవంతుల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని పనివాళ్లుగా చేరుతున్నారు. కొన్ని వారాల పాటు నమ్మకంగా పనిచేస్తూ ఇంట్లోని పరిస్థితులు, నగదు, నగలు ఎక్కడ దాస్తారనే విషయాలపై పూర్తి సమాచారం సేకరిస్తున్నారు. యజమానులు ఊరికి వెళ్లినప్పుడు లేదా ఏమరపాటుగా ఉన్నప్పుడు రెక్కీ నిర్వహించి, తమ అనుచరులతో కలిసి దోపిడీలకు పాల్పడుతున్నారు. జరిగిన మూడు ఘటనల్లోనూ నిందితులు ఇదే పద్ధతిని అనుసరించినట్లు స్పష్టమవుతోంది.

నేపాల్ నుంచి ఆపరేషన్

ఈ కేసుల్లో అరెస్టయిన నిందితులను విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దోపిడీల వెనుక నేపాల్‌లో ఉన్న కొందరు మాస్టర్ మైండ్‌లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పనికి వెళ్లేవారిని ఎంపిక చేయడం దగ్గర నుంచి, దోపిడీ తర్వాత పోలీసులకు చిక్కకుండా ఎలా పారిపోవాలో కూడా వారే సూచనలు ఇస్తున్నట్లు తేలింది. దోచుకున్న సొత్తుతో పట్టుబడకుండా ఉండేందుకు పుణె, ముంబై నగరాలను షెల్టర్ జోన్లుగా వాడుకుంటున్నారు.

పోలీసులకు కొత్త సవాల్

గతంలో నగర పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన రాజస్థాన్‌కు చెందిన 'ముఖియా గ్యాంగ్' తరహాలోనే ఇప్పుడు ఈ నేపాలీ ముఠాలు సవాల్ విసురుతున్నాయి. అయితే, నేపాలీ గ్యాంగ్ వ్యవహారం అంతర్జాతీయ అంశాలతో ముడిపడి ఉండటంతో పోలీసులకు మరింత కష్టంగా మారింది. నిందితులు నేపాల్‌కు పారిపోతే వారిని తిరిగి తీసుకురావడం ఒప్పందాల కారణంగా జటిలమవుతోంది. అయినప్పటికీ, ఈ ముఠాలను పట్టుకునేందుకు నగర పోలీసులు 'ఆపరేషన్ నేపాల్' పేరుతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నారు. గత కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని అరెస్ట్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

www.ninadam.in

నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM డిజిటల్ ఎడిషన్

శనివారం మే 9 2026

ninadam.in

తన నివాసంలో నిరాహారదీక్షను ప్రారంభించిన వి.హనుమంతరావు

బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ వీహెచ్ నిరాహారదీక్ష

హైదరాబాద్ మే 9 (నినాదం) :
తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆమరణ నిరాహారదీక్షను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన దీక్షకు దిగారు. బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన దీక్షను ప్రారంభించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల అభ్యున్నతి జరగాలంటే, ముందుగా వారి జనాభా ఎంత ఉందో స్పష్టంగా తెలియాలని వీహెచ్ వాదిస్తున్నారు. జనగణనలో బీసీ కులాలను కూడా లెక్కించడం ద్వారానే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన న్యాయం జరుగుతుందని చెబుతున్నారు. మే 8వ తేదీ లోపు ఈ విషయంలో స్పష్టత ఇచ్చిన తర్వాతే ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రావాలని వీహెచ్ గతంలోనే అల్టిమేటం ఇచ్చారు. ఈ లోపు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, తాను రాసిన లేఖలకు జవాబు లేకపోవడంతో ఆయన ఈరోజు దీక్షను ప్రారంభించారు. కేవలం బీసీల హక్కుల కోసమే ఈ పోరాటమని ఆయన స్పష్టం చేశారు.

బిజెపి దాడికి నిరసనగా బంద్

బిఆర్ఎస్ పిలుపుతో స్వచ్ఛందంగా మద్దతు

కరీంనగర్, మే 9 (నినాదం) :
ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై బీజేపీ దాడిని నిరసిస్తూ బీఆర్ ఎస్ ఇచ్చిన బంద్ కొనసాగుతోంది. నగరం లోని వ్యాపార, వాణిజ్య సంఘాలు స్వచ్ఛందం గా బంద్‌ను పాటించాయి. బంద్ నేపథ్యంలో రోడ్లపైకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్క అరెస్టు చేసి టీటీసీకి తరలించారు. శనివారం ఉదయం నుంచే గంగుల కమలాకర్ ఇంటి వద్ద మోహరించిన పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులను అరెస్టు చేశారు. మరోవైపు కరీంనగర్‌లో నిర్వహిస్తున్న బంద్‌లో పాల్గొనేందుకు గంగాధర మండలం బూరుగుపల్లి నుంచి బయల్దేరిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను మార్గమధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని బూరుగుపల్లిలోని నివాసానికి తరలించి హౌస్ అరెస్టు చేశారు. ఇక కరీంనగం లో బంద్ ప్రశాంతంగా కొనసాగు తోంది. నగరంలో వ్యాపార వాణిజ్య సంఘాలు సచ్ఛంధంగా గా బందును పాటిస్తున్నాయి నగరంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపార వాణిజ్యాలని మూసి ఉన్నాయి మరోవైపు పోలీసులు రోడ్లపైకి వస్తున్న టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులకు కొనసాగిస్తున్నారు

పంజాబ్ నేషన్ బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యవసాయ అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ మే 9 (నినాదం) :
హైదరాబాద్ యూసుఫ్ గూడా లోని నిమ్స్ మిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వ్యవసాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. రైతులతో సంబంధాలను బలోపేతం చేయడం, వ్యవసాయ రుణాలపై అవగా హన కల్పించడం, మరియు వ్యవసాయ రంగానికి వివిధ వ్యవసాయ వ్యాపార, ఆర్థిక సహాయ కార్యక్రమాలను అందించడం అనే లక్ష్యాలతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్లో "వ్యవసాయ అవగాహన కార్యక్రమాన్ని" విజయవంతంగా నిర్వహిం చింది. బ్యాంకుకు చెందిన ప్రముఖులు మరియు సీనియర్ అధికారుల సమక్షంలో రిబ్బన్ కటింగ్, వ్యవసాయ అవగాహన కార్యక్రమంపై పరిచయ ప్రసంగంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం లాంఛనప్రాయంగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సర్కిల్ హెడ్ అరవింద్ కర్రా; సికింద్రా బాద్ సర్కిల్ హెడ్ సుజీత్ ఝా; హైదరాబాద్ జోనల్ మేనేజర్ వందన పాండే, తదితర సీనియర్ అధికారులు హాజరై, విలువైన ప్రసంగాలు చేశారు. వ్యవసాయ వృద్ధి, గ్రామీణ శ్రేయస్సు మరియు ఆర్థిక సమ్మిళితం పట్ల బ్యాంక్ యొక్క నిబద్ధతను ప్రముఖులు నొక్కి చెప్పారు. పంజాబ్ జాతీయ బ్యాంక్ అందించే వివిధ వ్యవసాయ ఉత్పత్తులు మరియు పథకాలపై హైదరాబాద్ సర్కిల్ కార్యాలయానికి చెందిన గణేష్ ఒక వివరణాత్మక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ను అందించారు. ఈ సమావేశంలో రైతులు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు మరియు అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు మద్దతుగా రూపొందించిన ప్రత్యేక బ్యాంకింగ్ పరిష్కారాలను ప్రముఖంగా ప్రస్తావించారు.

క్రైస్తవులకు శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

- పాస్టర్స్ వెల్ఫేర్ అధ్యక్షుడు డాక్టర్ పీటర్

హైదరాబాద్ మే 9 (నినాదం) :
హైదరాబాద్ నగరంలోని క్రైస్తవులకు శ్మశాన వాటికలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్నో ఏళ్ళుగా శ్మశాన వాటికలకు స్థలం కేటాయింపు పెండింగ్లో ఉందని సీఎం రేవంత్రెడ్డి పట్టించుకోవాలని ఖైరతాబాద్ పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షుడు డాక్టర్ బి. పీటర్ అన్నారు. శనివారం ఫిలింనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో చర్చిల నిర్మాణానికి, పునరుద్దరణకు నిధులు వస్తున్నాయని, క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు కూడా ఇచ్చారని, ప్రతియేటా ఓవర్సీస్ స్టడీస్ కోసం 100 మంది విద్యార్థులకు ' 20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నారని ఇది ఎంతో సంతోషించే విషయమని అదే విధంగా క్రైస్తవులు చనిపోయినప్పుడు ఎన్నో బాధలు పడుతున్నారని ఈ విషయాన్ని తాము ఎన్నోసార్లు గత ప్రభుత్వాలకు చెప్పినా పట్టించుకోలేదని రేవంత్రెడ్డి క్రైస్తవుల బాధను అర్థం చేసుకొని క్రైస్తవులకు శ్మశాన వాటికలకు స్థలాలను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న క్రైస్తవులకు శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ ఫోరం అధ్యక్షులు ఆంథోని దాస్, థామస్, వీలియం, టి. ప్రభుదాస్, జీవన్, రవిపాల్, అనిల్కుమార్, సంపత్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ పాలిటిక్స్..
హైదరాబాదులో తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

- విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్
- తమ ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లోని రిసార్ట్‌కు తరలించిన కాంగ్రెస్

హైదరాబాద్ మే 9 (నినాదం) :
తమిళనాడు రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠ ఇప్పుడు హైదరాబాద్‌కు చేరింది. రాష్ట్రంలో 'హంగ్' ఏర్పడటంతో, ఎమ్మెల్యేల కొనుగోలుకు బేరసారాలు (హార్స్ ట్రేడింగ్) జరుగుతాయనే భయంతో తమిళనాడు కాంగ్రెస్ కమిటీ తమ ఐదుగురు ఎమ్మెల్యేలను ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తరలించింది. తమిళనాడులో సంక్షోభం సమసిపోయేంత వరకు వీరు హైదరాబాద్‌లోని ఒక రిసార్ట్‌లో బస చేయనున్నట్లు సమాచారం. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకేకి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తన ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి తెలంగా

ణను సురక్షిత ప్రాంతంగా ఎంచుకుంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో, ఎమ్మెల్యేలకు పూర్తి రక్షణ ఉంటుందని అధిష్ఠానం భావించింది. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పడే వరకు వీరు ఇక్కడే ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు తమ మద్దతు లేఖలను గవర్నర్‌కు అందజేశాయి.

ప్రధాని మోడీ సభకు భారీగా తరలిరండి

- పిలుపునిచ్చిన బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్

నారాయణపేట ప్రతినిధి, మే 9, (నినాదం):
తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే లక్ష్యంగా రేపు భాగ్యనగర్ లో జరగబోయే బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది విచ్చేస్తున్న సందర్భంగా నారాయణపేట మున్సిపాలిటీ నుండి కూడా భారీగా తరలి రావాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికలల్లో అస్సాం, బెంగాల్, పుదుచ్చేరి లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అదే ఊపును తెలంగాణలో కొనసాగించాలని మహిళా రిజర్వేషన్ బిల్లు డి లిమిటేషన్ బిల్లులను అడ్డుకున్న కాంగ్రెస్ కుటిల రాజకీయాన్ని

తెలంగాణ ప్రజల ఎదుట ఎండగట్టడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇట్టి సభకు విచ్చేస్తున్నారని అన్నారు. కావునా నారాయణపేట పట్టణం నుండి రవాణా వ్యవస్థ కై ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు మహిళలు, యువకులు, రైతులు,భారతీయ జనతా పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, పట్టణ కమిటీ, కౌన్సిలర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పార్టీ బి ఎల్ ఏ 2 లు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు పార్టీ కార్యకర్తలు అందరూ ఖచ్చితమైన సమయానికి తమ తమకు కేటాయించిన బస్సులలో ఉదయం 10 గంటలకు ఖచ్చితమైన సమయానికి విధిగా బయలుదేరగలరని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి కోరారు.

మూసీలో పడిపోయిన మహిళను కాపాడిన హైడ్రా

- సమాచారం అందిన 16 నిమిషాల్లో రంగంలోకి దిగిన హైడ్రా ఆఖీఈ

హైదరాబాద్, మే 9 (నినాదం) :
అంబార్పేటలోని గోల్నాక సమీపంలో మూసీలో పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైడ్రా కాపాడింది. ఉదయం 10.51 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్ కు ఫోన్ రాగా.. 11.07 గంటలకు హైడ్రా బృందాలు అక్కడకు చేరుకున్నాయి. అంబర్‌పేట్ సమీపంలోని గోల్నాక, భాగ్యనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇందిర (49) శుక్రవారం రాత్రి మూసీలో పడిపోయింది. ఆ సమీపంలో ఒడ్డుకు చేరే అవకాశం లేని చోట.. చెట్లు అడ్డం ఉన్న చోట మూసీలోకి ఆమె జారి పడిపోయింది. రాత్రంతా ఆమె మూసీలోనే భయం భయంగా గడిపింది. కేకలు వేసినా ఎవరికీ వినపడలేదు. శనివారం ఉదయం 10 గంటల తర్వాత

స్థానికులు గుర్తించారు. బయటకు తీయడానికి అవకాశం లేకపోవడంతో హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 90001 13667 కు ఫోన్ చేసి స్థానికులు సమాచారం ఇచ్చారు. స్వామి (ఆఖీఈ రెస్క్యూ ఇంచార్జి) టీమ్ 16 అంబర్‌పేట్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హైడ్రా సహాయక చర్యలు జరుగుతుండగానే ఫైర్ సిబ్బంది కూడా అక్కడకు చేరుకున్నారు. పెద్ద నిచ్చెన సహాయంతో డీఆర్ఎఫ్ బృందం సభ్యులు కిందకు దిగి మూసీలో ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్న మహిళను కాపాడారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులు, స్థానిక పోలీసులకు అప్పగించారు. పొరపాటున జారి పడిపోయినట్టు ఆమె చెప్పారు. భర్త లేదని యిద్దరి పిల్లలతో అక్కడే ఉంటున్నా అని ఆమె చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైడ్రా సిబ్బంది రక్షించిన తీరును స్థానికులు అభినందించారు.

వినేశ్ ఫొగాట్‌పై భారత రెజ్లింగ్ సమాఖ్య అనర్హత వేటు

న్యూ ఢిల్లీ, మే 9 (నినాదం) :
ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) నిషేధం విధించింది. మే 10 -12 తేదీల మధ్య జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. క్రమశిక్షణా రాహిత్యం, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిందనే ఆరోపణలపై షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీంతో పాటు జూన్ 26 వరకు దేశీయ పోటీల్లో పాల్గొనేందుకు అనర్హురాలిగా ప్రకటించింది. దీంతో యూపీలోని గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌కు ఆమె దూరంగా ఉండనుంది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం, రిటైర్మెంట్ తర్వాత తిరిగి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆరు నెలల నోటీస్

వ్యవధిని పూర్తి చేయడంలో వినేశ్ ఫొగాట్ విఫలమైనట్లు డబ్ల్యూఎఫ్ఐ తెలిపింది. వినేశ్ ప్రవర్తన భారత రెజ్లింగ్ ప్రతిష్ఠను దెబ్బతీసిందని, దేశం అవమానపడేలా ఆమె వ్యవహరించారని పేర్కొంది. జాతీయ, అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించింది. ప్యారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హురాలిగా వేటుపటడంతో పాటు నాలుగు ప్రధాన ఆరోపణలపై వినేశ్ నుంచి వివరణ కోరింది. డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ సొంత ఊరిలో పోటీలు జరుగుతున్నాయని, ఆ ప్రాంతంలో పోటీపడటం తనను మానసిక ఒత్తిడి గురిచేస్తోందని వినేశ్ ఫొగాట్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది. బ్రిజ్‌భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేసిన ఆరుగురు మహిళల్లో తాను కూడా ఉన్నానని చెప్పిన వినేశ్ ఫొగాట్... పోటీల సందర్భంగా తనకు లేదా తన జట్టు సభ్యులకు ఏం జరిగినా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అవుతుందని హెచ్చరించింది. అయితే పోటీల ప్రారంభానికి ఒకరోజు ముందు డబ్ల్యూఎఫ్ఐ నుంచి ఈ ప్రకటన వచ్చింది.

చిన్నారుల అత్యుత్సాహం.. రోహిత్ శర్మకు ఇబ్బందికర పరిస్థితి..

ముంబయి మే 9 (నినాదం) :
టీమ్ఇండియా, ముంబయి ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మకు చేదు అనుభవం ఎదురైంది. ఇటీవల రోహిత్ తన కారులో కూర్చుని అభిమానులకు అభివాదం చేస్తుండగా.. ఇద్దరు చిన్నారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. హిట్‌మ్యాన్ చేతి గడియారాన్ని వారు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వెంటనే అప్రమత్తమైన రోహిత్ తన చేయిని లోపలికి లాక్కొని ఆ చిన్నారులను మందలిస్తూ అద్దాలు మూసివేశాడు. అయితే, ఆ పిల్లలు కావాలని అలా చేశారా? లేదా ఫోటో తీసుకునే క్రమంలో ఇలా జరిగిందా అనేది దానిపై స్పష్టత

లేదు. హిట్‌మ్యాన్ ధరించిన ఆ చేతి గడియారం 'రోలెక్స్ జిరాఫ్' బ్రాండ్‌దని, దాని విలువ దాదాపు రూ.3.25 కోట్లు ఉంటుందని నెటిజన్లు అంటున్నారు. ఇక, రోహిత్ ప్రస్తుతం ఐపీఎల్ 2026లో బిజిబిజీగా ఉన్నాడు. లఖ్‌నవూతో జరిగిన గత మ్యాచ్‌లో ఈ ముంబయి బ్యాటర్ 44 బంతుల్లో 84 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. జట్టులో స్టార్ ఆటగాళ్లకు కొదవ లేకున్నా ఈ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ మెరుగైన ప్రదర్శన చేయట్లేదు. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి మూడింట మాత్రమే విజయం సాధించింది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడక తప్పదు. ముంబయి తదుపరి మ్యాచ్‌లో ఆర్సీబీతో (మే 10న) రాయ్‌పుర్‌లో తలపడనుంది.

రాఘవ కన్‌స్ట్రక్షన్ తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ మే 9 (నినాదం) :
జిల్లాలోని మాగనూరు మండల కేంద్రం పెద్ద వాగు నుంచి రాఘవ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా ను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అడ్డుకున్నారు. నారాయణపేట- మక్తల్- కొడంగల్ ఎత్తిపోతల్లో భాగంగా కొనసాగుతున్న పైప్‌లైన్ , ట్యాంకు నిర్మాణం పనులకు మాగనూరు వాగు నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన రాఘవ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. శనివారం కూడా హిటాచితో ఇసుకను తరలించేందుకు పనులను ప్రారంభించగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వాగు వద్దకు చేరుకొని అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. అనుమతులు లేకుండా పెద్దవాగు నుంచి ఇసుకను తరలిస్తే భవిష్యత్తులో గ్రామస్తులకు తాగునీరు, సాగు నీటి ఇబ్బందులు తలెత్తుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివారు రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఎంత మాత్రం సహించబోమని హెచ్చరించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలకు అధికారులు, పోలీసులు సహకరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

దొంగలను చితకబాదిన స్థానికులు

కామారెడ్డి మే 9 (నినాదం) :
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దొంగతనానికి ప్రయత్నించిన ఇద్దరు దొంగలను స్థానికులు చితకబాదారు. దొంగలను రోడ్డు మీద పడేసి కొట్టారు. జిల్లా కేంద్రంలోని ఫారెస్టు కార్యాయలం దగ్గర ఘటన జరిగింది. ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో దొంగతనానికి ఇంట్లోకి చొరబడ్డారు. వారిని గమనించి ఇంటి ఓనర్ భయంతో కేకలు వేసారు. స్పందించిన స్థానికులు ఇద్దరిని పట్టుకుని దేహశుద్ధి చేసారు. తరువాత పోలీసులకు అప్పగించారు.

మాజీ మంత్రి గంగుల కమలాకర్ హౌస్ అరెస్ట్

కరీంనగర్ మే 9 (నినాదం) :
కరీంనగర్లో రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచరులు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి నేపథ్యంలో నేడు కరీంనగర్ బంద్కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ బంద్లో పాల్గొనకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా గంగుల కమలాకర్ నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా నిరోధించారు. అదే సమయంలో పలువురు నాయకులు, కార్పొరేటర్లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులతో గంగుల వాగ్వాదనికి దిగడంతో పోలీసులు అయన ను అరెస్టు చేసి తరలించారు.

మన్నె క్రిశాంక్ బెయిల్ పై విడుదల

సంగారెడ్డి మే 9 (నినాదం) :
మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బెయిల్ పై సంగారెడ్డి జైలునుంచి విడుదల అయ్యారు. జైలు బయట అయన మీడియాతో మాట్లాడారు. అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కాలని చూస్తే భయపడే ప్రసక్తే లేదు. ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగుతూనే ఉంటానని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులను, సోషల్ మీడియాలో ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకుంటోంది. ఇప్పటికైనా గాడితప్పిన లా అండ్ ఆర్డర్ మీద ఫోకస్ చేయండి, ప్రతిపక్షాల మీద కాదని అన్నారు.

వివాహిత ఆదృశ్యం

ఉప్పల్ మే 9 (నినాదం) :
కుటుంబ కలహాలతో ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యం అయింది. ఉప్పల్ పిఎస్ పరిధి ఆదర్శ్ నగర్ కాలనీకి చెందిన సారంగా జమున (36) అనే గృహిణి కనిపించకుండా పోయింది. ఈనెల 3న భర్త, పిల్లలతో జరిగిన కుటుంబ కలహాల అనంతరం మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త రాముడు ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు వెంటనే ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

www.ninadam.in

నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM డిజిటల్ ఎడిషన్

శనివారం మే 9 2026

ninadam.in

తమిళనాట కొత్త రాజకీయ సమీకరణాలు..
సీఎం రేసులో అనూహ్యంగా తిరుమావళవన్?

- తమిళనాడులో హంగ్.. ప్రభుత్వ ఏర్పాటుపై తీవ్ర ఉత్కంఠ
- మెజారిటీకి రెండు సీట్ల దూరంలో నిలిచిన విజయ్ పార్టీ టీవీకే
- కేవలం రెండు సీట్లతో కింగ్ మేకర్‌గా మారిన వీసీకే పార్టీ
- వీసీకే చీఫ్ తిరుమావళవన్‌కు సీఎం పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం
- విజయ్‌ను నిలువరించేందుకు ఏకమవుతున్న డీఎంకే, అన్నాడీఎంకే

చెన్నై, మే 9 (నినాదం) :
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని పరిణామాలకు, సరికొత్త సమీకరణాలకు దారితీస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో సంకీర్ణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) మ్యాజిక్ ఫిగర్‌కు రెండు సీట్ల దూరంలో నిలిచిపోవడంతో ప్రభుత్వ ఏర్పాటు చేయాలంటే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం విజయ్ నాయకత్వంలోని కూటమి బలం 116గా ఉంది. ఇందులో టీవీకేకు 107 మంది, కాంగ్రెస్‌కు ఐదుగురు, వామపక్షాలకు నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరో ఇద్దరి మద్దతు లభిస్తే విజయ్ సులభంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరు. ఇక్కడే రెండు స్థానాలున్న వీసీకే పాత్ర కీలకంగా మారింది. అయితే, వీసీకే తన మద్దతుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలలో ఒకరు చెన్నైకి చేరుకుంటున్నారని, ఇద్దరూ సంతకాలు చేశాకే తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వీసీకే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ రోజు సాయంత్రం 4 గంటలకు వీసీకే తన వైఖరిని వెల్లడించే అవకాశం ఉంది. అంతకుముందు విజయ్.. ఏఎంఎంకే, ఐయూఎంఎల్ పార్టీల మద్దతు కోరగా, వారు నిరాకరించారు.

విజయ్‌ను అడ్డుకునేందుకు
డీఎంకే, అన్నాడీఎంకేల బంధం?

విజయ్ కూటమికి మద్దతు కూడగట్టే ప్రయత్నాల్లో ఉండగా, తెరవెనుక మరో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. దశాబ్దాలుగా ప్రత్యర్థులుగా ఉన్న డీఎంకే, అన్నాడీఎంకేలు.. విజయ్ ప్రభంజనాన్ని, ఆయన్ను అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా రహస్య మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తమిళ రాజకీయాల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఈ రెండు పార్టీలు ఏకతాటిపైకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

తిరుమావళవన్‌కు ముఖ్యమంత్రి పదవిని ఆఫర్!

ఈ రెండు పార్టీలు కలిసి వీసీకే మద్దతును కూడా కోరినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వీసీకే అధినేత తిరుమావళవన్‌కు ముఖ్యమంత్రి పదవిని ఆఫర్ చేసినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ కూటమికి కూడా సంఖ్యాబలం ఓ పెద్ద సమస్యగా ఉంది. డీఎంకే (59), అన్నాడీఎంకే (47)లకు వీసీకే (2) కలిసినా వారి బలం 108కి మాత్రమే చేరుతుంది. మెజారిటీకి ఇంకా 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం తమిళనాడులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. విజయ్ కూటమి, డీఎంకే-అన్నాడీఎంకే కూటమి మధ్య అధికార పోరు తీవ్రస్థాయికి చేరింది. అందరి దృష్టి వీసీకే నిర్ణయంపైనే కేంద్రీకృతమై ఉంది. ఆ పార్టీ ఎటువైపు మొగ్గు చూపుతుందనే దానిపైనే తదుపరి ప్రభుత్వం ఎవరిదన్నది ఆధారపడి ఉంది.

టీవీకేకు తాము మద్దతివ్వడం లేదన్న దినకరన్

- గవర్నర్‌కు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలిసిందని వెల్లడి
- మా ఎమ్మెల్యే సంతకం పెట్టిన అసలు లేఖ ఎక్కడుందని ప్రశ్న
- ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడి

చెన్నై, మే 9 (నినాదం) :
తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు తాము మద్దతిస్తున్నామని జరుగుతున్న ప్రచారాన్ని అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం (ఏఎంఎంకే) పార్టీ అధినేత టీటీవీ దినకరన్ కొట్టిపారేశారు. విజయ్ పార్టీకి తాము మద్దతివ్వడం లేదని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మన్నార్‌గుడి నియోజకవర్గం నుంచి ఏఎంఎంకే అభ్యర్థి ఎస్.కామరాజ్ విజయం సాధించారు. తమ ఎమ్మెల్యే టీవీకేకు మద్దతిస్తున్నట్లు ప్రచారం సాగుతోందని, కానీ అందులో నిజం లేదని తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్యే టీవీకేకు మద్దతిస్తున్నట్లు గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలిసిందని పేర్కొన్నారు. అయితే అసలైన లేఖ ఎక్కడ ఉందో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయని వ్యాఖ్యానించారు. టీవీకేకు మద్దతిస్తున్నట్లు తాను లేఖపై సంతకం చేసినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని ఎమ్మెల్యే ఎస్.కామరాజ్ కూడా తోసిపుచ్చారు. అది ఏఐ వీడియో అని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తాము ఇప్పటికే గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం చేయకూడదని, వెంటనే దీనిని పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, టీవీకే అధినేత విజయ్ త్వరలో వీసీకే చీఫ్ తిరుమావళవన్‌ను కలవనున్నారని తెలుస్తోంది. తనకు మద్దతివ్వాలని విజయ్ కోరనున్నారు.

తన 'ఎక్స్' ఖాతా బయోను మార్చిన మమతా బెనర్జీ

- మూడుసార్లు ముఖ్యమంత్రినని బయోలో స్పష్టంగా ప్రస్తావన
- 15, 16, 17వ విధానసభలకు సీఎంగా ఉన్నట్లు పేర్కొన్న దీదీ
- రాజీనామా ప్రచారానికి బయో మార్పుతో సమాధానమిచ్చినట్లు విశ్లేషణ

కోల్‌కత్తా, మే 9 (నినాదం) :
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' బయోను మార్చడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో ఓటమి తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన ప్రచారాన్ని ఖండించిన కొద్ది రోజులకే ఈ మార్పు జరగడం గమనార్హం. గతంలో మమత బయో లో "తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక చైర్‌ఒ ర్సన్. గౌరవనీయ పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి" అని ఉండేది. అయితే, ఇప్పుడు దానిని అప్‌డేట్ చేశారు. కొత్త బయోలో "తృణ మూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక చైర్‌పర్సన్. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)" అని స్పష్టంగా పేర్కొన్నారు. వరుసగా మూడుసార్లు తాను ముఖ్యమంత్రిగా ఎన్నికైన విషయాన్ని (15, 16, 17వ విధానసభలకు) నొక్కి చెప్పడం ద్వారా, తాను పదవిలో కొనసాగుతున్నానని, తప్పుకునే ప్రసక్తే లేదని ఆమె పరోక్షంగా బలమైన సందేశం పంపినట్లు రాజకీయ విశ్లేష కులు భావిస్తున్నారు. రాజీనామా వదంతులకు అడ్డుకట్ట వేసి, తన అధికారాన్ని పునరుద్ఘా టించే వ్యూహంలో భాగంగానే ఈ బయో మార్పు జరిగిందని చర్చించుకుంటున్నారు.

సీఎం సువేందు అధికారికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు..

ప్రజల విజయమని వ్యాఖ్య

అమరావతి, మే 9 (నినాదం) :
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయాన్ని భారత ప్రజల విజయంగా పవన్ అభివర్ణించారు. ముఖ్యంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మించిన బెంగాల్ గడ్డపై, ఆయన ఆశయాలకు అనుగుణంగా బీజేపీ అధికారం చేపట్టడం ఒక గొప్ప నివాళి అని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల పోరాటం తర్వాత లభించిన ఈ ఫలితం కార్యకర్తల కృషికి దక్కిన గౌరవమని కొనియాడారు. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయని... సువేందు అధికారి నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన ఆశించారు. హింస, అరాచకాలకు తావులేకుండా పారదర్శకమైన పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది అని చెబుతూ.. అమిత్ షా, నితిన్ నబిన్, సమిక్ భట్టాచార్యలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

- పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

న్యూఢిల్లీ, మే 9 (నినాదం) :
భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయీ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను

ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

సహకార శాఖలో పారదర్శకంగా
ప్రమోషన్లు, పోస్టింగులు

- ఉద్యోగులకు సమయానికి పదోన్నతులు
- వారి ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వ్యవసాయ,సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, మే 9 (నినాదం) :
సహకార శాఖలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది వివిధ కేడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, పదోన్నతులు పొందిన ఉద్యోగులు విజయవాడలో వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు పదోన్నతులు త్వరితగతిన మంజూరు చేయడమే కాకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేసినందుకు ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రమోషన్లు పొందిన ఉద్యోగుల అభ్యర్థన మేరకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేక్ కట్ చేసి ఉద్యోగులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించడమే కాకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగులు సానుకూల వాతావరణంలో పనిచేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, వారి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే సహకార శాఖలో వివిధ కేడర్ల ఉద్యోగులకు జారీ చేసిన ప్రమోషన్లలో 100 శాతం పారదర్శకత పాటించామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో సహకార శాఖలో వివిధ కేడర్లలో దాదాపు 350కు పైగా ప్రమోషన్లు కల్పించబడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ప్రమోషన్ ప్రక్రియ అమలు చేయడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతమైందన్నారు. అలాగే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇచ్చిన ఆదేశాలతో ప్రమోషన్లు, పోస్టింగులు అత్యంత పారదర్శకంగా అమలయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జీసీబీవీ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి. విజయ్ కుమార్, పి. రాజశేఖర్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి. సందీప్, సహా అధ్యక్షుడు యు. రమేష్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు వై. యేసు కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి ఎన్. భావనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి లోకేష్

ఇంద్రకీలాద్రి మే 9 (నినాదం) :
విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మ వారిని ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దర్శించుకున్నారు. అయనకు దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అమ్మ వారి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేసారు. అమ్మ వారిని దర్శనం తరువాత అధికారులు వేద పండితులచే ఆశీర్వాదం కల్పించి అమ్మ వారి చిత్రపటాన్ని,అమ్మ వారి ప్రసాదాన్ని అందించారు. లోకేష్ రాకతో అమ్మ వారి ఆలయానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఆలయ అభివృద్ధి గురించి ఆలయ అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మ వారి దర్శనం కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు.

తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

- విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం

చెన్నై, మే 9 (నినాదం) :
తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిం దేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల

చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కు ప్రభుత్వం కార్యాచరణ

శ్రీకాకుళం మే 9 (నినాదం) :
16న నరసన్నపేటలో బేలింగ్ యంత్రం ప్రారంభించనున్న సీఎం నరసన్నపేట చెత్త సంపద కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ బేలింగ్ యంత్రం నరసన్నపేట, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రంలోని ఐదు చోట్ల బేలింగ్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 16న సీఎం చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని చెత్త సంపద కేంద్రంలో ఈ యంత్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ యంత్రంతో ప్లాస్టిక్ వ్యర్థాలను కంప్రెస్ చేసి, కట్టలుగా కట్టేస్తారు. వాటిని సూరత్‌లోని ప్లాస్టిక్ రీసైక్లింగ్ పరిశ్రమకు తరలిస్తారు.

34రెచ్చిపోతున్న మట్టి, మద్యం మాఫియాలు

మార్కాపురం మే 9 (నినాదం) :
మార్కాపురం జిల్లాలో మట్టి, మద్యం మాఫియా రెచ్చిపోతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆరోపించారు.మార్కాపురం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే, మైనింగ్ శాఖ అధికారులు అక్రమ మట్టి తరలింపును పట్టించుకోవడం లేదని, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శించారు.

హిడ్మా రక్షణ దళ సభ్యురాలు లక్ష్మే లొంగుబాటు

అల్లూరి సీతారామరాజు జిల్లా మే 9 (నినాదం) :

ఏపీలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా రక్షణ దళంలో పనిచేసిన పొడియం లక్ష్మే (20) శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్గడ్ కు చెందిన ఈమె పై రూ. లక్ష రివార్డు ఉంది. పార్టీలో వెట్టిచాకిరి, పోలీసుల గస్తీ పెరగడం, అభివృద్ధికి ఆటంకం కలిగించడం నచ్చక జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు హింసను వీడి లొంగిపోవాలని ఓఎస్డీ పంకజ్ కుమార్ కోరారు.

తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో సాగునీటి వనరుల అభివృద్ధికి మహర్దశ

మైదుకూరు, మే 9 (నినాదం) :
తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మైదుకూరు నియోజకవర్గంలోనీ తెలుగుగంగ, కేసీ కాలువతో పాటు చిన్ననీటిపారుదల శాఖ పరిధిలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఆయకట్టుకు అనుగుణంగా నిధుల కేటాయింపునకు ప్రభుత్వం అనుమతి తెలిపింది.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుగంగ, కేసీ కాలువ, చిన్ననీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి ఆయకట్టు పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.తెలుగుగంగ పరిధిలో 11 పనులకు రూ.136.25 లక్షలు, కేసీ కాలువ పరిధిలో 15 పనులకు రూ.89.95 లక్షలు, చిన్ననీటిపారుదల శాఖ పరిధిలో మైదుకూరు ఎర్రచెరువుతో పాటు బ్రహ్మంగారి మఠం మండలంలోని మరో 8 చెరువుల పునరుద్ధరణ పనులకు రూ.73.80 లక్షలు ఖర్చు చేయనున్నారు.కేసీ కాలువ ఆయకట్టుకు మంజూరైన నిధులకు సంబంధించి రూ.10 లక్షలలోపు పనులను సాగునీటి వినియోగదారుల సంఘాలతో, రూ.10 లక్షలు పైబడితే టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టనున్నట్లు డీఈఈ పుల్లయ్య తెలిపారు.